గోషామహల్‌లో గోమాత పూజలు


గోమాత పూజలు చేస్తున్న నాయకులు

అబిడ్స్: గోషామహల్‌లోని చందన్‌వాడి, నవరతన్ గిరి, లక్ష్మీనారాయణ్ బస్తీ ప్రాంతాల్లో గోమాత పూజలు పెద్ద ఎత్తున చేపట్టారు. గో సేవకుడు, గోషామహల్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నేత రాము ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం అయోధ్య అక్షింతలు ఇంటింటా పంపిణీ చేశారు.

చార్మినార్‌లో ప్రజాపాలనపై సమీక్ష

చార్మినార్: మొదటి దశ ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్ అన్నారు. ఆదివారం మూసాబౌలిలోని తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో దఫా ప్రజాపాలన కార్యక్రమం ఏప్రిల్‌లో ఉంటుందన్నారు.

ఆకట్టుకున్న 'అంతరిక్ష విజ్ఞానం'

అబిడ్స్: అంతరిక్ష విజ్ఞానంపై అబిడ్స్ డైమండ్ జూబ్లీ హైస్కూల్‌లో 'ఎ జర్నీ ఎమాంగ్ ది స్టార్స్' పేరుతో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకుంది. ఆదివారం(2వ రోజు) నగరంలోని పలు పాఠశాలలకు చెందిన దాదాపు 4 వేల మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. స్పేస్ మ్యూజియం, కాస్మిక్ అడ్వాంటేజ్ అంశాలపై ఉపాధ్యాయులు బోధించారు. 2డీ, 3డీ, అంతరిక్ష చలన చిత్రాలు ఆకట్టుకునేలా ఉన్నాయి.

స్టార్స్‌పై విద్యార్థులకు అవగాహన

సౌర కుటుంబంపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా ప్రదర్శన కొనసాగింది. సోలార్ సిస్టం, ప్లానెట్స్, మూన్, సన్‌లైట్, శాటిలైట్ సిస్టం, అల్ట్రా వైలెట్ లాంటి అంశాలపై మ్యూజిక్‌తో కూడిన ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతేకాకుండా చంద్రాయన్, మంగళ్‌యాన్, ఆదిత్య శాటిలైట్ గురించి ఉపాధ్యాయులు, కొంతమంది విద్యార్థులు ప్రత్యేకంగా వివరించారు.

విద్యార్థుల అవగాహన కోసం..

విద్యార్థులకు వైజ్ఞానిక ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పించేందుకే ఈ సైన్స్ ప్రదర్శనలు చేపట్టామని పాఠశాల డైరెక్టర్ ఏకేఎస్‌ఐ నూర్దీన్ రుమాని, కన్వీనర్ అలీవాలు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత గాడే తెలిపారు. వైజ్ఞానిక శాస్త్రంలో కలుగుతున్న మార్పులు, ఆధునిక సాంకేతిక విప్లవంపై అవగాహన చిత్రాలు చూపించామన్నారు.


విద్యార్థుల సందడి




విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

పండుగలా అక్షింతల పంపిణీ


అక్షింతలు పంపిణీ చేస్తున్న అమర్‌సింగ్ తదితరులు

గోల్కొండ: ఈ నెల 22వ తేదీన ప్రతి ఇల్లు విద్యుత్ దీపాలతో వెలగాలని బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ అన్నారు. ఆదివారం ఆయన గుడిమల్కాపూర్‌లో ఇంటింటికీ తిరిగి శ్రీరాముని అక్షింతలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అమర్‌సింగ్ మాట్లాడుతూ.. జనవరి 22 ప్రపంచానికే పర్వదినం అన్నారు. ఆ రోజు శ్రీరాముని మందిర ప్రారంభోత్సవం ఉంటుందని, దీనిని పెద్ద పండగలా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు జి.సునీల్‌యాదవ్ తదితరులున్నారు.

ఆలయ సిబ్బందికి వస్తువులు పంపిణీ


సిబ్బందికి వస్తువులు అందిస్తున్న అంజదుల్లా, శివకుమార్

గౌలిపురా: డివిజన్‌లోని పటేల్‌నగర్‌లో ఎంబీటీ జాయింట్ సెక్రటరీ బుంగ శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ పూజారులకు ఉలెన్ స్వెటర్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంబీటీ యాకుత్‌పురా నియోజకవర్గ నాయకుడు అంజదుల్లా ఖాన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రమోద్ మహారాజ్, జి.ప్రకాశ్, బుంగ సాయికుమార్, బుంగ శ్రావణ్ కుమార్, బుంగ సందీప్‌కుమార్, బుంగ లిఖిత్‌కుమార్, బుంగ ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

'శ్రీవైష్ణవ' సంఘం అభివృద్ధికి కృషి


కేలండర్ ఆవిష్కరిస్తున్న వేణుమాధవ్

లంగర్‌హౌస్: చాదత్త శ్రీ వైష్ణవ సంఘం అభివృద్ధికి సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్ అన్నారు. సంఘానికి సంబంధించిన 2024 నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన లంగర్‌హౌస్‌లో ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ధనుర్మాస ఏకాదశి పూజలతో పాటు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రవీందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకట యోగి, రఘునాథ్ తదితరులున్నారు.

12 నుంచి లింగాయత్‌ల సమ్మేళనం


సమావేశంలో మాట్లాడుతున్న గంగా మాతాజీ

జియాగూడ: ఈ నెల 12వ తేదీ నుంచి 14 వరకు కర్ణాటకలోని కూడల సంగమం వేదికగా 37వ శరణు మేళ లింగాయత్‌ల సమ్మేళం నిర్వహించనున్నట్టు మహా జగద్గురు గంగా మాతాజీ తెలిపారు బసవ ధర్మ పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి గంగామాతాజీ నేతృత్వంలో ఆదివారం జియాగూడలోని బసవ మండపంలో లింగాయత్‌ల శరణు మేళ కూడల సంగమం ప్రచార సభ నిర్వహించారు. బసవ మండపం నిర్వాహకులు అనిమిషానంద స్వామీజీ, బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి అమర్‌సింగ్, సీనియర్ నాయకుడు-కేశవస్వామి నగర్ చైర్మన్ దర్పల్లి నర్సింలు, జియాగూడ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కె.నర్సింగ్ రావు, కుల్సుంపురా ఏసీపీ ఎంఏ జావేద్, ఇన్‌స్పెక్టర్ కె.అశోక్‌కుమార్, లతా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలత, తెలంగాణ రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడు శంకరప్ప పాటిల్, ప్రధాన కార్యదర్శి అనిల్‌పాటిల్, ఉపాధ్యక్షుడు కె.జగన్నాథ్, ప్రభాకర్ సతాడే, వైద్యనాదప్ప, జియాగూడ బసవ మండల అధ్యక్షుడు భాగ్యవాన్, ప్రధాన కార్యదర్శి కె.మారుతి కార్యక్రమానికి హాజరై బసవేశ్వరుడి పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ ప్రతినిధులు నాగరాజ్ ఖాల్సే, శివాజీ, జైరాజ్ గురుశెట్టి తదితరులున్నారు.

నేడు 'పీఎంఎన్‌ఏఎం' మేళా

బహదూర్‌పురా: పాతబస్తీ తాడ్‌బన్‌లోని ప్రభుత్వ ఓల్డ్ సిటీ ఐటీఐలో నేడు(సోమవారం) ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్(పీఎంఎన్‌ఏఎం) మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పీఎంఎన్ఏఎంకు ఎస్ఎస్‌సీ, ఐటీఐ, పీఎంకేవీఐ, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై.. 18 ఏళ్లు నిండిన అభ్యర్థులు హాజరవ్వొచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్‌తో రావాలి. మరిన్ని వివరాలకు 040-24461815 నంబర్‌లో సంప్రదించవచ్చు.

వంద రోజుల పాలనపై పూజలు


పూజలు చేస్తున్న వెంకటేశ్

చార్మినార్: వంద రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిందని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ అన్నారు. రేవంత్‌రెడ్డి వంద రోజుల పాలన సందర్భంగా ఆయన ఆదివారం చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

నెల రోజుల సీఎం పాలన భేష్


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

గోల్కొండ: ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లోనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సత్తా చాటారని కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణ అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం కార్వాన్ బాంజావాడీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ మాట్లాడారు. కొన్ని పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే మర్చిపోతారని చెప్పారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నరని తెలిపారు. ప్రజాపాలనలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని కాంగ్రెస్ ప్రభుత్వం బట్టబయలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎ.చంద్రశేఖర్, అమీద్‌ఖాన్, రాములు, చంటిబాబు తదితరులున్నారు.

వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాలి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ

సుల్తాన్‌బజార్: సమాజంలోని మార్పులకు అనుగుణంగా వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని హోమ్ వ్యవస్థాపకుడు, ఉస్మానియా ఆర్థోపెడిక్ విభాగం మాజీ హెచ్‌ఓడీ డాక్టర్ బి.రామకృష్ణ అన్నారు. మూడు రోజులుగా కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాలలో జరుగుతున్న హోమ్-2024 సదస్సు ఆదివారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామకృష్ణ మాట్లాడుతూ... వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు జరగాలన్నారు. ఇలాంటి సదస్సులతో యువ పీజీలు వృత్తిలో నైపుణం పెంచుకునే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం హోమ్ సదస్సు చైర్మన్ డాక్టర్ వై.తిమ్మారెడ్డితో కలిసి పీజీ వైద్య విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సదస్సు సమన్వయకర్తలు డాక్టర్ జి.రమేశ్, డాక్టర్ ఎ.కృష్ణారెడ్డి, డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ బి.సుధీర్, డాక్టర్ శివరాం నాయక్ డాక్టర్ శేఖర్ డాక్టర్ సతీశ్ చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో ఘనంగా బోనాలు


అన్నదాన కార్యక్రమం

గోల్కొండ: గుడిమల్కాపూర్ తాళ్లగడ్డలోని శ్రీ తోట్ల పోచమ్మ ఆలయ బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠాపన పూర్తయిన సందర్భంగా ఆదివారం బోనాలు నిర్వహించారు. కార్యక్రమానికి గుడిమల్కాపూర్ పరిసరాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బోనాల సమర్పణ తర్వాత అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల రాజగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్.దుర్గాదాస్ యాదవ్, బీజేపీ నాయకుడు టి.అమర్‌సింగ్ తదితరులున్నారు.

ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు


కవేలి కమాన్‌లో అక్షింతల పంపిణీ

గౌలిపురా: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు ఆదివారం సుల్తాన్‌షాహీ కవేలి కమాన్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్నాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్తీలోని ఇంటింటికీ తిరుగుతూ శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పి.శంకర్, కె.ఆనంద్‌కుమార్, కె.గోపాలకృష్ణ, తల్లారి గోవింద్ కుమార్, ఏబీ రూపేశ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ బస్తీలో...

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని సీఐబీ క్వార్టర్‌లోని నల్ల పోచమ్మ బస్తీలో ఆదివారం అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఆధ్వర్యంలో భక్తులు ఇంటింటికీ తిరుగుతూ శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదర్శ మహేశ్, డొంకి యాదగిరి, మహేంద్ర గిరి, సారథి, సుధీర్, కాడి సురేందర్, శ్రీకాంత్, సిద్ధూ పాల్గొన్నారు.


సీఐబీ క్వార్టర్స్ నల్ల పోచమ్మ బస్తీలో శ్రీరాముని అక్షింతలు పంపిణీ

విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మలను ఆదుకోండి

గన్‌ఫౌండ్రీ: రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్‌లోని బీసీ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేములవాడ మదన్‌మోహన్, కృష్ణామాచార్యులు మాట్లాడారు. గత పదేళ్లలో దాదాపు 800 మంది విశ్వకర్మలు ఆకలి చావులతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కనీసం పరామర్శించకపోగా ప్రగతిభవన్ దగ్గరకు కూడా రానివ్వలేదని గుర్తుచేశారు. అనంతరం పలు సమస్యలపై ప్రభుత్వానికి మెమొరాండం అందజేయాలని తీర్మానించారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు లాల్‌కోట వెంకటాచారి, కోశాధికారి రవీంద్రాచారి, స్వర్ణకార సంఘం గౌరవ సలహాదారుడు ఎర్రోజు వేణుగోపాల్ ఉన్నారు.

స్పీకర్ పదవికి న్యాయం చేస్తా


స్పీకర్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: స్పీకర్ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఆదివారం రవీంద్రభారతిలో గోల్కొండ సాహితీ కళా సమితి, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్య సాధన ఫౌండేషన్ల ఆధ్వర్యంలో స్పీకర్‌కు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్‌లో కళావేదిక ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి, ఓయూ విశ్రాంత ప్రొఫెసర్ భాగయ్య, గోల్కొండ సాహితీ కళా సమితి అధ్యక్షుడు అర్ధచంద్ర ప్రకాష్‌రెడ్డి, బి.రాఘవేంద్ర చార్యులు, పి.బడేసాబ్ తదితరులున్నారు.

'సామాజిక సేవల' కేలండర్ ఆవిష్కరణ


కేలండర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి లక్ష్మణ్, శ్రీరాములు

చార్మినార్: మున్నూరు కాపు సామాజిక వర్గాలకు చేయూత అందిస్తున్న పాత నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు, ప్రతినిధులు అభినందనీయులని రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ అన్నారు. పాత నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలతో రూపొందించిన 2024 వార్షిక కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల కిట్స్, స్కాలర్‌షిప్స్, ఉచిత మెడికల్ క్యాంప్స్ లాంటి సేవలు కొనసాగించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బిట్ల హంసరాజ్, మహాసభ ధర్మకర్త మందా సూర్యప్రకాష్, చంద్రకుమార్, దేవర శెట్టి ప్రభాకర్, అల్లం భానుమూర్తి, పల్లె శ్రావణ్, పోసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు

గన్‌ఫౌండ్రీ: జియాగూడలో నిర్వహిస్తున్న పేకాట క్లబ్‌పై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ మధుమోహన్ ఆదివారం తెలిపారు. వారి నుంచి రూ.23,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లన్న గుడి ప్రాంతంలో ఓ ఇంట్లో జూదం ఆడుతున్నట్టు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. స్థానికుడు ఎం.వెంకటేశ్ గౌడ్(45), నవోదయనగర్‌కు చెందిన బి.బస్వరాజ్, ఎం.గురుస్వామి(37), ఇందిరానగర్‌కు చెందిన వి.జైపాల్(49), సబ్జిమండికి చెందిన షేక్ అన్వర్(50)ని అదుపులోకి తీసుకున్నారు.

సీఎంని కలిసిన సతీశ్‌కుమార్ దంపతులు



అబిడ్స్: సీఎం రేవంత్‌రెడ్డిని గోషామహల్ నియోజకవర్గానికి చెందిన గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టి.సతీశ్‌కుమార్ దంపతులు ఆదివారం కలిశారు. సీఎం నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సతీశ్‌కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్రం అగ్రగామిగా మారుతుందన్నారు.

ఎగ్జిబిషన్‌లో రంగోలీ పోటీలు

అబిడ్స్: ఎగ్జిబిషన్‌లో ఆదివారం రంగోలీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా.. ఎగ్జిబిషన్ సొసైటీ లేడీస్ సబ్ కమిటీ సభ్యులు విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు.

కరెంట్ షాక్‌తో మహిళ మృతి

విజయనగర్‌కాలనీ: కరెంట్ షాక్‌తో మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సిహెచ్. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... తాళ్లగడ్డలో నివసించే పద్మ ఆదివారం మధ్యాహ్నం దుస్తులు ఉతికేందుకు వాషింగ్ మెషీన్ ఆన్ చేయగా షాక్ తగిలింది. స్పృహ కోల్పోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

పుట్‌పాత్ వ్యాపారులను వేధించొద్దు


మిలటరీ అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గోల్కొండ: పుట్‌పాత్ వ్యాపారుల సమస్యలపై కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మెహిదీపట్నం గ్యారిసన్‌లోని మిలటరీ అధికారులతో సమావేశమయ్యారు. మెహిదీపట్నం, టోలిచౌకి, హకీంపేట్ తదితర ప్రాంతాల్లోని ఫుట్‌పాత్ వ్యాపారులను మిలటరీ జవాన్‌లు వేధిస్తున్నారని అధికారి సింగ్ దృష్టికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీసుకెళ్లారు. చిరువ్యాపారుల పొట్ట కొట్టొద్దని సూచించారు. పలుచోట్ల ఫుట్‌పాత్‌లకు ఆనుకొని ఉన్న మిలటరీ స్థలాలకు పటిష్ఠమైన పెన్సింగ్ ఉండటం వల్ల అటు వైపు వెళ్లేందుకు అవకాశమే లేదన్నారు. అయినా కూడా సైనికులు లాఠీలతో చిరు వ్యాపారులను భయాందోళనకు గురిచేస్తున్నారని చెప్పారు. అనంతరం మిలటరీ అధికారి సింగ్ మాట్లాడుతూ.. తమకు ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నామన్నారు. కాబట్టే మిలటరీ స్థలాల చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నామని, చిరువ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, హారూన్ ఫరాన్, మజీద్ తదితరులున్నారు.

ముదిరాజ్ సంఘం ముగ్గుల పోటీలు

జియాగూడ: కార్వాన్ డివిజన్‌లోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి పోటీలు నిర్వహించినట్టు ప్రోగ్రాం అధ్యక్షుడు సేనాపతి మన్మదు ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు భారతి తుపాకుల తెలిపారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన సంక్రాతి ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన


వైద్యం చేయించుకుంటున్న ప్రమోద్‌కుమార్

చార్మినార్: మారుతున్న కాలానికి అనుగుణంగా క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ అన్నారు. ఆదివారం పాతబస్తీ చార్‌కమాన్‌లోని అగర్వాల్ శిక్షా సమితిలో రెనోవా హాస్పిటల్స్, అగర్వాల్ శిక్షా సమితి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ కేడ్లా ప్రారంభించడంతో పాటు వైద్యులను సత్కరించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ నమ్రత శర్మ, డాక్టర్ యుగేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. 500 మందికి పైగా అగర్వాల్ శిక్షా సమితి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

కన్నుల పండువగా మహా పడిపూజ


పూజలో పాల్గొన్న అంజయ్య

చార్మినార్: మీరాలంమండీలోని శ్రీ మహంకాళేశ్వర ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా జరిగింది. పడి హారతి, సాముహిక హారతితో పాటు మహంకాళి అమ్మవారికి పంచ హారతి తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ ఛాముండేశ్వరి గురుదత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ ద్వారా భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో శ్రీ మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, అలంకార బ్రహ్మ ఆత్రేయాచార్యులు, చలువాది శ్రీకాంత్ గురుస్వామి, సాయినాథ్ గురుస్వామి, సంతోష్ గుప్తా, కాట రమేశ్ పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

టిఫిన్ సెంటర్‌లో స్వల్ప అగ్నిప్రమాదం


హోటల్‌లోని కిచెన్ విభాగంలో చెలరేగుతున్న మంటలు

సంతోష్‌నగర్: శ్రీ రాఘవేంద్ర ఉడిపి టిఫిన్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. హోటల్ నిర్వాహకులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు.

గోషామహల్‌లో గోమాత పూజలు



గోమాత పూజలు చేస్తున్న నాయకులు

అబిడ్స్: గోషామహల్‌లోని చందన్‌వాడి, నవరతన్‌గిరి, లక్ష్మీనారాయణ్ బస్తీ ప్రాంతాల్లో గోమాత పూజలు పెద్ద ఎత్తున చేపట్టారు. గో సేవకుడు, గోషామహల్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నేత రాము ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం అయోధ్య అక్షింతలు ఇంటింటా పంపిణీ చేశారు.

చార్మినార్‌లో ప్రజాపాలనపై సమీక్ష

చార్మినార్: మొదటి దశ ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్ అన్నారు. ఆదివారం మూసాబౌలిలోని తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో దఫా ప్రజాపాలన కార్యక్రమం ఏప్రిల్‌లో ఉంటుందన్నారు.

ఆకట్టుకున్న 'అంతరిక్ష విజ్ఞానం'

అబిడ్స్: అంతరిక్ష విజ్ఞానంపై అబిడ్స్ డైమండ్ జూబ్లీ హైస్కూల్‌లో 'ఎ జర్నీ ఎమాంగ్ ది స్టార్స్' పేరుతో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకుంది. ఆదివారం(2వ రోజు) నగరంలోని పలు పాఠశాలలకు చెందిన దాదాపు 4 వేల మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. స్పేస్ మ్యూజియం, కాస్మిక్ అడ్వాంటేజ్ అంశాలపై ఉపాధ్యాయులు బోధించారు. 2డీ, 3డీ, అంతరిక్ష చలన చిత్రాలు ఆకట్టుకునేలా ఉన్నాయి.

స్టార్స్‌పై విద్యార్థులకు అవగాహన

సౌర కుటుంబంపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా ప్రదర్శన కొనసాగింది. సోలార్ సిస్టం, ప్లానెట్స్, మూన్, సన్‌లైట్, శాటిలైట్ సిస్టం, అల్ట్రా వైలెట్ లాంటి అంశాలపై మ్యూజిక్‌తో కూడిన ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతేకాకుండా చంద్రాయన్, మంగళయాన్, ఆదిత్య శాటిలైట్ గురించి ఉపాధ్యాయులు, కొంతమంది విద్యార్థులు ప్రత్యేకంగా వివరించారు.

విద్యార్థుల అవగాహన కోసం..

విద్యార్థులకు వైజ్ఞానిక ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పించేందుకే ఈ సైన్స్ ప్రదర్శనలు చేపట్టామని పాఠశాల డైరెక్టర్ ఏకేఎస్ఐ నూర్దీన్ రుమాని, కన్వీనర్ అలీవాలు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత గాడే తెలిపారు. వైజ్ఞానిక శాస్త్రంలో కలుగుతున్న మార్పులు, ఆధునిక సాంకేతిక విప్లవంపై అవగాహన చిత్రాలు చూపించామన్నారు.



విద్యార్థుల సందడి





విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

పండుగలా అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న అమర్‌సింగ్ తదితరులు

గోల్కొండ: ఈ నెల 22వ తేదీన ప్రతి ఇల్లు విద్యుత్ దీపాలతో వెలగాలని బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ అన్నారు. ఆదివారం ఆయన గుడిమల్కాపూర్‌లో ఇంటింటికీ తిరిగి శ్రీరాముని అక్షింతలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అమర్‌సింగ్ మాట్లాడుతూ.. జనవరి 22 ప్రపంచానికే పర్వదినం అన్నారు. ఆ రోజు శ్రీరాముని మందిర ప్రారంభోత్సవం ఉంటుందని, దీనిని పెద్ద పండగలా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు జి.సునీల్‌యాదవ్ తదితరులున్నారు.

ఆలయ సిబ్బందికి వస్తువులు పంపిణీ



సిబ్బందికి వస్తువులు అందిస్తున్న అంజదుల్లా, శివకుమార్

గౌలిపురా: డివిజన్‌లోని పటేల్‌నగర్‌లో ఎంబీటీ జాయింట్ సెక్రటరీ బుంగ శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ పూజారులకు ఉలెన్ స్వెట్లర్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంబీటీ యాకుత్‌పురా నియోజకవర్గ నాయకుడు అంజదుల్లా ఖాన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రమోద్ మహారాజ్, జి.ప్రకాశ్, బుంగ సాయికుమార్, బుంగ శ్రావణ్ కుమార్, బుంగ సందీప్‌కుమార్, బుంగ లిఖిత్‌కుమార్, బుంగ ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

12 నుంచి లింగాయత్‌ల సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న గంగా మాతాజీ

జియాగూడ: ఈ నెల 12వ తేదీ నుంచి 14 వరకు కర్ణాటకలోని కూడల సంగమం వేదికగా 37వ శరణు మేళ లింగాయత్‌ల సమ్మేళం నిర్వహించనున్నట్టు మహా జగద్గురు గంగా మాతాజీ తెలిపారు బసవ ధర్మ పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి గంగామాతాజీ నేతృత్వంలో ఆదివారం జియాగూడలోని బసవ మండపంలో లింగాయత్‌ల శరణు మేళ కూడల సంగమం ప్రచార సభ నిర్వహించారు. బసవ మండపం నిర్వాహకులు అనిమిషానంద స్వామీజీ, బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి అమర్‌సింగ్, సీనియర్ నాయకుడు-కేశవస్వామి నగర్ చైర్మన్ దర్పల్లి నర్సింలు, జియాగూడ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కె.నర్సింగ్ రావు, కుల్సుంపురా ఏసీపీ ఎంఏ జావేద్, ఇన్‌స్పెక్టర్ కె.అశోక్‌కుమార్, లతా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీ లత, తెలంగాణ రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడు శంకరప్ప పాటిల్, ప్రధాన కార్యదర్శి అనిల్‌పాటిల్, ఉపాధ్యక్షుడు కె.జగన్నాథ్, ప్రభాకర్ సతాడే, వైద్యనాదప్ప, జియాగూడ బసవ మండల అధ్యక్షుడు భాగ్యవాన్, ప్రధాన కార్యదర్శి కె.మారుతి కార్యక్రమానికి హాజరై బసవేశ్వరుడి పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ ప్రతినిధులు నాగరాజ్ ఖాల్సే, శివాజీ, జైరాజ్ గురుశెట్టి తదితరులున్నారు.

నేడు 'పీఎంఎన్ఏఎం' మేళా

బహదూర్‌పురా: పాతబస్తీ తాడ్‌బన్‌లోని ప్రభుత్వ ఓల్డ్ సిటీ ఐటీఐలో నేడు(సోమవారం) ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్(పీఎంఎన్ఏఎం) మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పీఎంఎన్ఏఎంకు ఎస్ఎస్‌సీ, ఐటీఐ, పీఎంకేవీఐ, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై.. 18 ఏళ్లు నిండిన అభ్యర్థులు హాజరవ్వొచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్‌తో రావాలి. మరిన్ని వివరాలకు 040–24461815 నంబర్‌లో సంప్రదించవచ్చు.

వంద రోజుల పాలనపై పూజలు



పూజలు చేస్తున్న వెంకటేశ్

చార్మినార్: వంద రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిందని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ అన్నారు. రేవంత్‌రెడ్డి వంద రోజుల పాలన సందర్భంగా ఆయన ఆదివారం చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మలను ఆదుకోండి

గన్‌ఫౌండ్రీ: రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్‌లోని బీసీ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేములవాడ మదన్‌మోహన్, కృష్ణామాచార్యులు మాట్లాడారు. గత పదేళ్లలో దాదాపు 800 మంది విశ్వకర్మలు ఆకలి చావులతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కనీసం పరామర్శించకపోగా ప్రగతిభవన్ దగ్గరకు కూడా రానివ్వలేదని గుర్తుచేశారు. అనంతరం పలు సమస్యలపై ప్రభుత్వానికి మెమొరాండం అందజేయాలని తీర్మానించారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు లాల్‌కోట వెంకటాచారి, కోశాధికారి రవీంద్రాచారి, స్వర్ణకార సంఘం గౌరవ సలహాదారుడు ఎర్రోజు వేణుగోపాల్ ఉన్నారు.

పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు

గన్‌ఫౌండ్రీ: జియాగూడలో నిర్వహిస్తున్న పేకాట క్లబ్‌పై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ మధుమోహన్ ఆదివారం తెలిపారు. వారి నుంచి రూ.23,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లన్న గుడి ప్రాంతంలో ఓ ఇంట్లో జూదం ఆడుతున్నట్టు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. స్థానికుడు ఎం.వెంకటేశ్ గౌడ్(45), నవోదయనగర్‌కు చెందిన బి.బస్వరాజ్, ఎం.గురుస్వామి(37), ఇందిరానగర్‌కు చెందిన వి.జైపాల్(49), సబ్జిమండికి చెందిన షేక్ అన్వర్(50)ని అదుపులోకి తీసుకున్నారు.

నెల రోజుల సీఎం పాలన భేష్



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

గోల్కొండ: ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లోనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సత్తా చాటారని కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణ అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం కార్వాన్ బాంజావాడీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ మాట్లాడారు. కొన్ని పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే మర్చిపోతారని చెప్పారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నరని తెలిపారు. ప్రజాపాలనలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని కాంగ్రెస్ ప్రభుత్వం బట్టబయలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎ.చంద్రశేఖర్, అమీద్‌ఖాన్, రాములు, చంటిబాబు తదితరులున్నారు.

వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ

సుల్తాన్‌బజార్: సమాజంలోని మార్పులకు అనుగుణంగా వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని హోమ్ వ్యవస్థాపకుడు, ఉస్మానియా ఆర్థోపెడిక్ విభాగం మాజీ హెచ్ఓడీ డాక్టర్ బి.రామకృష్ణ అన్నారు. మూడు రోజులుగా కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాలలో జరుగుతున్న హోమ్–2024 సదస్సు ఆదివారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామకృష్ణ మాట్లాడుతూ... వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు జరగాలన్నారు. ఇలాంటి సదస్సులతో యువ పీజీలు వృత్తిలో నైపుణం పెంచుకునే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం హోమ్ సదస్సు చైర్మన్ డాక్టర్ వై.తిమ్మారెడ్డితో కలిసి పీజీ వైద్య విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సదస్సు సమన్వయకర్తలు డాక్టర్ జి.రమేశ్, డాక్టర్ ఎ.కృష్ణారెడ్డి, డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ బి.సుధీర్, డాక్టర్ శివరాం నాయక్ డాక్టర్ శేఖర్ డాక్టర్ సతీశ్ చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

'శ్రీవైష్ణవ' సంఘం అభివృద్ధికి కృషి



కేలండర్ ఆవిష్కరిస్తున్న వేణుమాధవ్

లంగర్‌హౌస్: చాదత్త శ్రీ వైష్ణవ సంఘం అభివృద్ధికి సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్ అన్నారు. సంఘానికి సంబంధించిన 2024 నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన లంగర్‌హౌస్‌లో ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ధనుర్మాస ఏకాదశి పూజలతో పాటు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రవీందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకట యోగి, రఘునాథ్ తదితరులున్నారు.

గుడిమల్కాపూర్‌లో ఘనంగా బోనాలు



అన్నదాన కార్యక్రమం

గోల్కొండ: గుడిమల్కాపూర్ తాళ్లగడ్డలోని శ్రీ తోట్ల పోచమ్మ ఆలయ బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠాపన పూర్తయిన సందర్భంగా ఆదివారం బోనాలు నిర్వహించారు. కార్యక్రమానికి గుడిమల్కాపూర్ పరిసరాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బోనాల సమర్పణ తర్వాత అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల రాజగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్.దుర్గాదాస్ యాదవ్, బీజేపీ నాయకుడు టి.అమర్‌సింగ్ తదితరులున్నారు.

ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు



కవేలి కమాన్‌లో అక్షింతల పంపిణీ

గౌలిపురా: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు ఆదివారం సుల్తాన్‌షాహీ కవేలి కమాన్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్నాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్తీలోని ఇంటింటికీ తిరుగుతూ శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పి.శంకర్, కె.ఆనంద్‌కుమార్, కె.గోపాలకృష్ణ, తల్లారి గోవింద్ కుమార్, ఏబీ రూపేశ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ బస్తీలో...

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని సీబీఐ క్వార్టర్‌లోని నల్ల పోచమ్మ బస్తీలో ఆదివారం అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఆధ్వర్యంలో భక్తులు ఇంటింటికీ తిరుగుతూ శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదర్ల మహేశ్, డొంకి యాదగిరి, మహేంద్ర గిరి, సారథి, సుధీర్, కాడి సురేందర్, శ్రీకాంత్, సిద్ధూ పాల్గొన్నారు.



సీబీఐ క్వార్టర్స్ నల్ల పోచమ్మ బస్తీలో శ్రీరాముని అక్షింతలు పంపిణీ

స్పీకర్ పదవికి న్యాయం చేస్తా



స్పీకర్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: స్పీకర్ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఆదివారం రవీంద్రభారతిలో గోల్కొండ సాహితీ కళా సమితి, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్య సాధన ఫౌండేషన్ల ఆధ్వర్యంలో స్పీకర్‌కు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్‌లో కళావేదిక ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి, ఓయూ విశ్రాంత ప్రొఫెసర్ భాగయ్య, గోల్కొండ సాహితీ కళా సమితి అధ్యక్షుడు అర్ధచంద్ర ప్రకాశ్‌రెడ్డి, బి.రాఘవేంద్ర చార్యులు, పి.బడేసాబ్ తదితరులున్నారు.

'సామాజిక సేవల' కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి లక్ష్మణ్, శ్రీరాములు

చార్మినార్: మున్నూరు కాపు సామాజిక వర్గాలకు చేయూత అందిస్తున్న పాత నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు, ప్రతినిధులు అభినందనీయులని రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ అన్నారు. పాత నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలతో రూపొందించిన 2024 వార్షిక కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల కిట్స్, స్కాలర్‌షిప్స్, ఉచిత మెడికల్ క్యాంప్స్ లాంటి సేవలు కొనసాగించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బిట్ల హంసరాజ్, మహాసభ ధర్మకర్త మందా సూర్యప్రకాష్, చంద్రకుమార్, దేవర శెట్టి ప్రభాకర్, అల్లం భానుమూర్తి, పల్లె శ్రావణ్, పోసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంని కలిసిన సతీశ్‌కుమార్ దంపతులు



అబిడ్స్: సీఎం రేవంత్‌రెడ్డిని గోషామహల్ నియోజకవర్గానికి చెందిన గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టి.సతీశ్‌కుమార్ దంపతులు ఆదివారం కలిశారు. సీఎం నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సతీశ్‌కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్రం అగ్రగామిగా మారుతుందన్నారు.

ఎగ్జిబిషన్‌లో రంగోలీ పోటీలు

అబిడ్స్: ఎగ్జిబిషన్‌లో ఆదివారం రంగోలీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా.. ఎగ్జిబిషన్ సొసైటీ లేడీస్ సబ్ కమిటీ సభ్యులు విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు.

కరెంట్ షాక్‌తో మహిళ మృతి

విజయనగర్‌కాలనీ: కరెంట్ షాక్‌తో మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సిహెచ్. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... తాళ్లగడ్డలో నివసించే పద్మ ఆదివారం మధ్యాహ్నం దుస్తులు ఉతికేందుకు వాషింగ్ మెషీన్ ఆన్ చేయగా షాక్ తగిలింది. స్పృహ కోల్పోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

ఫుట్‌పాత్ వ్యాపారులను వేధించొద్దు



మిలటరీ అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గోల్కొండ: ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలపై కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మెహిదీపట్నం గ్యారిసన్‌లోని మిలటరీ అధికారులతో సమావేశమయ్యారు. మెహిదీపట్నం, టోలిచౌకీ, హకీంపేట్ తదితర ప్రాంతాల్లోని ఫుట్‌పాత్ వ్యాపారులను మిలటరీ జవాన్‌లు వేధిస్తున్నారని అధికారి సింగ్ దృష్టికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీసుకెళ్లారు. చిరువ్యాపారుల పొట్ట కొట్టొద్దని సూచించారు. పలుచోట్ల ఫుట్‌పాత్‌లకు ఆనుకొని ఉన్న మిలటరీ స్థలాలకు పటిష్ఠమైన పెన్సింగ్ ఉండటం వల్ల అటు వైపు వెళ్లేందుకు అవకాశమే లేదన్నారు. అయినా కూడా సైనికులు లాఠీలతో చిరు వ్యాపారులను భయాందోళనకు గురిచేస్తున్నారని చెప్పారు. అనంతరం మిలటరీ అధికారి సింగ్ మాట్లాడుతూ.. తమకు ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నామన్నారు. కాబట్టే మిలటరీ స్థలాల చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నామని, చిరువ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, హారూన్ ఫరాన్, మజీద్ తదితరులున్నారు.

ముదిరాజ్ సంఘం ముగ్గుల పోటీలు

జియాగూడ: కార్వాన్ డివిజన్‌లోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి పోటీలు నిర్వహించినట్టు ప్రోగ్రాం అధ్యక్షుడు సేనాపతి మన్మధు ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు భారతి తుపాకుల తెలిపారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన సంక్రాతి ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



వైద్యం చేయించుకుంటున్న ప్రమోద్‌కుమార్

చార్మినార్: మారుతున్న కాలానికి అనుగుణంగా క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ అన్నారు. ఆదివారం పాతబస్తీ చార్‌కమాన్‌లోని అగర్వాల్ శిక్షా సమితిలో రేనోవా హాస్పిటల్స్, అగర్వాల్ శిక్షా సమితి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ కేడ్యా ప్రారంభించడంతో పాటు వైద్యులను సత్కరించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ నమ్రత శర్మ, డాక్టర్ యుగేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. 500 మందికి పైగా అగర్వాల్ శిక్షా సమితి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

కనుల పండువగా మహా పడిపూజ



పూజలో పాల్గొన్న అంజయ్య

చార్మినార్: మీరాలంమండీలోని శ్రీ మహంకాళేశ్వర ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా జరిగింది. పడి హారతి, సాముహిక హారతితో పాటు మహంకాళి అమ్మవారికి పంచ హారతి తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ ఛాముండేశ్వరి గురుదత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ ద్వారా భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో శ్రీ మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, అలంకార బ్రహ్మ ఆత్రేయాచార్యులు, చలువాది శ్రీకాంత్ గురుస్వామి, సాయినాథ్ గురుస్వామి, సంతోష్ గుప్తా, కాట రమేశ్ పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

టిఫిన్ సెంటర్‌లో స్వల్ప అగ్నిప్రమాదం



హోటల్‌లోని కిచెన్ విభాగంలో చేలరేగుతున్న మంటలు

సంతోష్‌నగర్: శ్రీ రాఘవేంద్ర ఉడిపి టిఫిన్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. హోటల్ నిర్వాహకులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు.